నేడు ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రాక

చేవెళ్ల రూరల్, జూన్ 19 : చేవెళ్ల మండల పరిధి ఊరెళ్ల గ్రామ సమీపంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే వెనుక బడిన తరగతుల సంక్షేమ వసతి గృహంలో గురువారం విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు వేసేందుకు ముఖ్య అతిథిగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరవుతున్నారని బీజేపీ నాయకులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆమనగల్లు ఎంపీడీవోగా మాధురి

ఎంపీడీవో మాధురిని సన్మానిస్తున్న మండల పరిషత్ అధ్యక్షురాలు నేనావత్ అనిత

ఆమనగల్లు, జూన్ 19 : ఆమనగల్లు మండల ఎంపీడీవోగా కుసుమ మాధురి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కుసుమ మాధురి గతంలో సెర్ప్ హైదరాబాద్‌లో ప్రాజెక్టు మేనేజర్‌గా పనిచేసి బదిలీపై ఆమనగల్లు ఎంపీడీవో విచ్చేశారు. ఈ సందర్భంగా మాధురిని మండల పరిషత్ అధ్యక్షురాలు నేనావత్ అనిత ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఏఈ కృష్ణయ్య, ఎంపీవో శ్రీలత, సీనియర్ అసిస్టెంట్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ ప్రసన్నలత, టైపిస్టు రాకేశ్, మండల పరిషత్ సిబ్బంది ఉన్నారు.

అసంపూర్తి భవనంలో స్కూల్

డీఈవోకు గౌరెల్లి నాయకుల ఫిర్యాదు

డీఈవోకు ఫిర్యాదు చేస్తున్న బీఎస్పీ నాయకులు

పెద్దఅంబర్‌పేట, జూన్ 19: అసంపూర్తిగా నిర్మించిన భవనంలో ప్రైవేటు స్కూల్ నిర్వహణకు ఎలా అనుమతులు ఇస్తారని బీఎస్పీ నాయకులు ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావుకు ఫిర్యాదు చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం గౌరెల్లి గ్రామంలో భవన నిర్మాణం పూర్తికాకుండానే ప్రైవేటు స్కూల్ నిర్వహణకు అనుమతిచ్చిన ఎంఈవోపై చర్యలు తీసుకోవాలని కోరారు. కనీసం భవనం పూర్తయ్యిందా అని పరిశీలించకుండా అనుమతులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఎస్పీ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు గ్యార మల్లేశ్, పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణ, నాయకులు ధన్‌రాజ్, చిరంజీవి, మైసయ్య పాల్గొన్నారు.

సీఆర్‌పీ ప్రసాద్ మృతి బాధాకరం

మంచాల, జూన్ 19: విద్యావరుల కేంద్రంలోని రంగాపూర్ కాంప్లెక్స్ సీఆర్‌పీగా పనిచేస్తున్న టీవీవీఎస్ ప్రసాద్ మంగళవారం సాయంత్రం గుండె పోటుతో మృతి చెందాడు. బుధవారం ఎంఈవో కార్యాలయం ఎదుట తోటి సిబ్బంది సీఆర్‌పీలు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వీరితో పాటు సీఆర్‌పీలు జగదీశ్, గిరీశ్, కన్నయ్య, సత్యనారాయణ, యాదయ్యలు ఉన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

షాబాద్, జూన్ 19 : గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని బీఆర్‌ఎస్ నాయకుడు గుర్రాల విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. షాబాద్ మండలంలోని రుద్రారం గ్రామంలో బుధవారం విష్ణుసేన క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి శ్రీనివాస్ రెడ్డి టీమ్‌కు రూ.10వేల నగదుతో పాటు జ్ఞాపిక, రెండో బహుమతి కావలి అక్షయ్ టీమ్‌కు రూ.5వేల నగదు, జ్ఞాపికను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో యువకులు దీపక్‌రెడ్డి, నర్సింహులు తదితరులున్నారు.

విద్యాశాఖకు తక్షణమే మంత్రిని నియమించాలి

షాబాద్, జూన్ 19: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మహేందర్ డిమాండ్ చేశారు. బుధవారం షాబాద్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖకు మంత్రిని నియమించాలని కోరారు.

అపూర్వం ఆత్మీయ సమ్మేళనం

మొయినాబాద్, జూన్19: మండల పరిధిలోని అజీజ్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న 1988–99 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యార్థులు 38 మంది 35 ఏండ్ల తరువాత బాకారం గ్రామ రెవెన్యూలో ఉన్న డ్రీమ్‌వ్యాలీ రిసార్టులో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పటి గురువులు ఎం.భాగయ్య, అనురాధలను సన్మానించారు. అదే విధంగా బాకారం మాజీ సర్పంచ్, రాష్ట్రపతి అవార్డు పొందిన బద్దుల సుధాకర్‌యాదవ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్‌యాదవ్, రాజిరెడ్డి, మాధవరెడ్డి, కె వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివరామశర్మ, యాదయ్య, విఘ్నేశ్వర్‌గౌడ్, టి శారధ, నీరజ, ప్రేమలత, శారద పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
వర్తకులు, మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమావేశం

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, జూన్ 19 : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీని అన్ని రకాలుగా అభివృద్ధి చేయటానికి పలు ప్రతిపాదనలు సిద్ధం చేశామని, దానికనుగుణంగా వర్తక, వాణిజ్య సంఘాలు, మున్సిపల్, పోలీసు అధికారులకు సహకరించాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం వర్తక, వాణిజ్య సంఘాలతో పాటు పోలీసు, మున్సిపల్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని వర్తక, వాణిజ్య, ఇతర చిరువ్యాపారుల కోసం ఇప్పటి వరకు మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించే తైబజార్‌ను రద్దుచేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తైబజార్ నిర్వహణతో వ్యాపారులు, వర్తకులు రోడ్డుకిరువైపులా ఉన్న చిరువ్యాపారస్తులు డబ్బులు చెల్లించలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. ఇకమీదట తైబజార్ వేలం నిలిపివేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అలాగే, ఇబ్రహీంపట్నం పెద్దచెరువు సుందరీకరణతో పాటు చెరువుకట్ట మరమ్మతు కోసం రూ.20కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులతో పెద్దచెరువు సుందరీకరణతో పాటు చెరువుకట్ట మరమ్మతు పనులు చేపడుతామని ఆయన తెలిపారు. అలాగే, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారితో పాటు అంబేద్కర్ చౌరస్తా, తహసీల్దార్ రోడ్లల్లో ప్రజలు ట్రాఫిక్‌తో ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ రోడ్లల్లో ట్రాఫిక్ సమస్య తీర్చటం కోసం పోలీసు అధికారులు ప్రణాళిక రూపొందించాలన్నారు. రోడ్డుకిరువైపులా అడ్డదిడ్డంగా వాహనాల పార్కింగ్ చేయటం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అలాగే, ప్రతి బుధవారం సంతలో కూడా దుకాణాలు రోడ్డుపైనే పెట్టడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్నదన్నారు. ప్రతిరోజు రోడ్డుకిరువైపులా హద్దులను ఏర్పాటు చేస్తామని, హద్దులోపలోనే వాహనాలు పార్కింగ్ చేయాలని అన్నారు. అలాగే, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి సంబంధించిన బైపాస్‌రోడ్డును ఖానాపూర్ గేట్ నుంచి నాగన్‌పల్లి రోడ్డువరకు బీటీరోడ్డుగా మారుస్తామని ఆయన తెలిపారు. ఇబ్రహీంపట్నంలో తరుచుగా ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నందున బైపాస్‌రోడ్డును వినియోగంలోకి తీసుకురావటం కోసం ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కప్పరి స్రవంతి, వైస్‌చైర్మన్ మంగ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, ఏసీపీ కేవీపీ రాజు, సీఐ ఆంజనేయులు, ట్రాఫిక్ సీఐ గురునాయుడు, పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

మండలంలో ఎమ్మెల్యే పర్యటన

యాచారం : నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించడానికి బుధవారం ఆయన పర్యటించారు. మండలంలోని మంథన్‌గౌరెల్లిలో రూ.20లక్షలతో సీసీ రోడ్లను ప్రారంభించగా, రూ.5లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. కేసీతండాలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రాంభించారు. నల్లవెల్లిలో రూ.25లక్షలతో సీసీరోడ్లు, రూ,20లక్షలతో కమ్యూనిటీ భవనాలు ప్రారంభించారు. చింతపట్లలో రూ.20లక్షలతో సీసీరోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కొప్పు సుకన్య, ఎంపీటీసీలు కొర్ర జ్యోతి, లక్ష్మిపతి, లక్ష్మమ్మ, కాంగ్రెస్ నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు, అరవింద్, సంపత్, నర్సింహ, చెన్నయ్య, శ్రీను తదితరులున్నారు.

ప్రధానరోడ్ల అభివృద్ధికి కృషి

ఇబ్రహీంపట్నంరూరల్ : గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ ఉన్న ప్రధాన రోడ్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నాగార్జునసాగర్ ప్రధాన రహదారి నుంచి చర్లపటేల్‌గూడ, కర్ణంగూడ, ఎలిమినేడు, పోచారం గ్రామాల మీదుగా బొంగుళూరు వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి భూమిపూజ చేశారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన సందర్భంగా బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మిగిలిపోయిన అన్ని రహదారులను విస్తరిస్తామని ఆయన తెలిపారు. అలాగే, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజలకు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు త్వరలో అమలు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్, జడ్పీటీసీ మహిపాల్, చర్లపటేల్‌గూడ ఎంపీటీసీ ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు నరేందర్, కరుణాకర్, రవీందర్, శేఖర్ తదితరులున్నారు.

అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

భక్తిశ్రద్ధలతో రేణుక ఎల్లమ్మ తల్లి కల్యాణం

పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌టౌన్, జూన్ 19: షాద్‌నగర్ మున్సిపాలిటీలోని ముదిరాజ్‌కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి కల్యాణోత్సవాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కాలనీకి చెందిన నవీన్‌స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్‌తో కలిసి పూజలు చేశారు. అదే విధంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్‌ను నవీన్‌స్వామి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బచ్చలి నర్సింహ, నాయకులు జూపల్లి శంకర్, నందకిషోర్, శేఖర్, అశోక్, శ్రీకాంత్, నవీన్ పాల్గొన్నారు.

రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 19: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్, బీపీఈడీ, డీపీఈడీ మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పున చెల్లించి, వచ్చే నెల 1లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. రూ. 200 అపరాధ రుసుముతో 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 3లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania. ac.inలో చూసుకోవచ్చని తెలిపారు.

విద్యార్థులకు యూనిఫామ్స్ అందజేస్తున్న కౌన్సిలర్ శాంతమ్మ

నందిగామలో బడిబాట కార్యక్రమంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

షాద్‌నగర్‌టౌన్, జూన్19: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య ఉంటుందని షాద్‌నగర్ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ శాంతమ్మ అన్నారు. పట్టణంలోని ఆర్టీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ఏక రూప దుస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాల్‌రాజ్, ఉపాధ్యాయులు సుధాకర్, సరోజమ్మ, రజిత, స్కూల్ చైర్మన్ శైలజ, నాయకులు, స్థానికులు సుధీర్, శివ, రాఘవేందర్, ఉదయ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

నందిగామలో ర్యాలీ..

నందిగామ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో ఉపాధ్యాయులు బుధవారం ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. బడీడు పిల్లలను పాఠశాలకు పంపించాలని, తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుధాకర్, రత్నయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇనాంగూడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన దేసారం రాఘవేందర్‌గౌడ్ సొంత నిధులతో విద్యార్థులకు బుధవారం పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సవిత, అంగన్‌వాడీ టీచర్ అంతటి ప్రభావతితో కలిసి బ్యాగులు, నోట్ పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు.

బాటసింగారం ప్రభుత్వ పాఠశాలల్లో ..

బాటసింగారంలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు యునిఫామ్స్, నోట్ పుస్తకాలను ఎంపీపీ బుర్ర రేఖామహేందర్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జడ్పీటీసీ బింగి దాస్‌గౌడ్‌తో కలిసి బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటేశ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్‌పాషా, ప్రధానోపాధ్యాయులు యాదగిరి, మాలిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రహదారి విస్తరణ పనులు త్వరగా చేపట్టాలి

రాష్ట్ర పాల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు సత్యనారాయణరెడ్డి

చేవెళ్ల రూరల్/చేవెళ్లటౌన్, జూన్ 19 : హైదరాబాద్ – బీజాపూర్ హైవేలోని అప్ప జంక్షన్ నుంచి మన్నేగూడ వరకు నాలుగు లేన్ల రహదారి విస్తరణ పనులు త్వరగా చేపట్టి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం ఎన్‌హెచ్‌ఏఐ నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ నాగేశ్వర్ రావును ఆయన కలిసి పనులు త్వరగా చేపట్టాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణకు సంబంధించి ఐదు సంవత్సరాల క్రితం మంజూరైనప్పటికీ పనులు మొదలు పెట్టలేదని తెలిపారు. రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలని నాగేశ్వర్‌రావును కోరామని తెలిపారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారని, త్వరలోనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని తెలిపారన్నారు.

ఎన్‌హెచ్‌ఏఐ రీజనల్ మేనేజర్ నాగేశ్వర్‌రావును కలిసిన రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు సత్యనారాయణరెడ్డి

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

ఎంఈవో సర్దార్‌నాయక్

కడ్తాల్, జూన్ 19: ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పాఠశాలలకు చేరుకోవాలని మండల విద్యాధికారి సర్దార్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని ముద్విన్, చరికొండ, కొర్చకొండతండా, పల్లెచెల్కతండా, పెద్దారెడ్డిచెరువు తండా, నాగిరెడ్డిగూడతండా, న్యామతాపూర్ గ్రామాల్లోని పాఠశాలలను మండల నోడల్ అధికారి జంగయ్యతో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ముద్విన్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రార్థన సమయానికి నలుగురి ఉపాధ్యాయులకుగానూ ఒక్కరే హాజరయ్యారని, మిగతా ముగ్గురు ఉపాధ్యాయులు ఐదు నిమిషాలు ఆలస్యంగా రావడంతో వారికి ఒక్క పూట సెలవు వేసినట్లు తెలిపారు. పెద్దారెడ్డిచెరువు తండా, నాగిరెడ్డిగూడ తండాలోని ప్రాథమిక పాఠశాలల నిర్ణీత సమయం సాయంత్రం నాలుగు గంటలకు ముందే తాళాలు ఉండటంతో సంబంధిత ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

యాచారం, జూన్19: ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉపాధి కూలీలు ఆందోళనకు దిగారు. కూలీలకు ఇవ్వాల్సిన బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. అనంతరం ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, ఏపీవో లింగయ్యకు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య మాట్లాడుతూ..ఉపాధి కూలీలకు రెండు నెలలుగా బిల్లులు చెల్లించక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఉపాధి కూలీలకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే చెలించాలని డిమాండ్ చేశారు. లేదంటే సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు జిల్లా వ్యాప్తంగా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మయ్య, ఇందిరమ్మ, జంగయ్య, సాయిలు, చెన్నారెడ్డి, ఉపాధి కూలీలు తదితరులున్నారు.

మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఉపాధి కూలీలు

ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలి

బడంగ్‌పేట, జూన్ 19 : మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని బడంగ్‌పేట్ మున్సి పల్ మేయర్ చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సాయిబాలాజీ ఫేస్–1 కాలనీ కమ్యూనిటీ హాల్‌లో జన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఏర్పాటు చేసిన బ్యూటీషియన్ శిక్షణను మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు వంటింటికి పరిమితం కాకుండా ఆర్థికాభివృద్ధిని సాధించేలా ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంఈడీ పరీక్షా తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 19: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈడీ పరీక్షా తేదీలను మార్చినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24, 26 తేదీల్లో జరుగనున్న ఎంఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేసినట్లు చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెల 1, 3 తేదీల్లో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఇతర వివరాలకు www. osmania.ac.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయించాలి

నేడే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

ఆదిబట్లలో అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శిస్తున్న ఎలిమినేడు ప్రభుత్వ వైద్య అధికారి మోహన్

షాద్‌నగర్‌టౌన్, జూన్ 19: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు షాద్‌నగర్ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి మంగళవారం తెలిపారు. పట్టణంలోని షాద్‌నగర్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం 10గంటలకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. షాద్‌నగర్ డివిజన్‌లో 1–19సంవత్సరాలు పిల్లలు 85,776మంది ఉన్నారని, వారందరికీ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. షాద్‌నగర్ డివిజన్‌లోని 312అంగన్‌వాడీ కేంద్రాల్లో 11202మంది, 256 ప్రభుత్వ పాఠశాలల్లో 33,813మంది, 89ప్రైవేట్ పాఠశాలల్లో 36540మంది, 9 జూనియర్ కళాశాలల్లో 421మంది మొత్తం 85,776మంది పిల్లలందరికీ తప్పకుండా మాత్రలను అందించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ఆదిబట్ల, జూన్ 19: ప్రతి విద్యార్థికి అల్బెండజోల్ మాత్రలు వేయాలని ఎలిమినేడు ప్రభుత్వ దవాఖాన వైద్యాధికారి మోహన్ అన్నారు. బుధవారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రైవేట్ పాఠశాలలో చదివే 1 సంవత్సరం నుంచి 19 సంవత్సరాల పిల్లలకు వేయాలని అన్నారు. ఎలిమినేడు ప్రభుత్వ దవాఖాన పరిధిలోని 8840 మంది విద్యార్థులకు ఈ మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. ఆదిబట్లలోని అంగన్‌వాడీ సెంటర్‌ను వీహెచ్, టైటాస్, హెచ్‌ఈవోను సందర్శించారు. విద్యార్థులకు తప్పనిసరిగా ఈ మాత్రలు వేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

షాబాద్ : నేడు శంకర్‌పల్లిలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చిన్నారులకు మాత్రలు వేయనున్నట్లు శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ప్రభుత్వ దవాఖాన ప్రశాంతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం చిన్న శంకర్‌పల్లి ప్రభుత్వ పాఠశాల, వివేకానంద స్కూల్, కళాశాల, ఫత్తేపూర్ తదితర పాఠశాలల్లో ఉచితంగా ఈ మాత్రలను ఇవ్వనున్నట్లు చెప్పారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి

మంచాల, జూన్ 19: ఉపాధిహామీ పథకం పనులను కూలీలు సద్వినియోగం చేసుకొని జీవనోపాధులను మెరుగుపర్చుకోవాలని ఏపీవో వీరాంజనేయులు తెలిపారు. 15వ సామాజిక తనిఖీలో భాగంగా బుధవారం మంచాల మండలం చిత్తాపూర్ గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023 ఏప్రిల్ 1వ నుంచి 2024 మార్చి 31వరకు జరిగిన పనులపై తనిఖీ నిర్వహించినట్లు చెప్పారు. గతంలో వ్యవసాయ పొలాల వద్ద చేపట్టిన పనులను సామాజిక తనిఖీ బృందం క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించినట్లు పేర్కొన్నారు. చిత్తాపూర్‌లో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు రూ.19లక్షల కూలీ డబ్బులను చెల్లించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సుకన్య, పంచాయతీ కార్యదర్శి దివ్య, టీఏలు శేఖర్, శ్రీనివాస్‌లు, సురేశ్ పాల్గొన్నారు.



చిత్తాపూర్‌లో ఉపాధి పనులపై గ్రామ సభ నిర్వహిస్తున్న ఏపీవో

ఆర్థిక సాయం అందజేత

కడ్తాల్, జూన్ 19: మండల కేంద్రంలోని పలు వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి ఎంపీటీసీల ఫోరం జిల్లా గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. ఇటీవల గ్రామంలో చనిపోయిన బండి జయమ్మ, పోతుగళ్ల పద్మ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబాలకు నాలుగు వేల చొప్పున రూ.8 వేలు ఆర్థిక సాయం, క్వింటాలు బియ్యం అందజేశారు. ఆయన వెంట పీఏసీఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, మాజీ సర్పంచ్ బీచ్యానాయక్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు యాదయ్యగౌడ్, మల్లేశ్‌గౌడ్, బుచ్చయ్య, శ్రీనివాస్, మహేశ్, రాజేశ్, భానుకిరణ్, రాజునాయక్, రామకృష్ణ, శ్రీకాంత్, నరేశ్ పాల్గొన్నారు.

చేవెళ్లలో..

చేవెళ్ల రూరల్/ చేవెళ్లటౌన్ : చేవెళ్ల మండల పరిధి ఆలూర్ గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న హర్యానాయక్ నాలుగు నెలల క్రితం హత్యకు గురయ్యాడు. విద్యుత్ అధికారులు, సిబ్బంది, యూనియన్ నాయకులు బాధిత కుటుంబానికి ఆర్థికంగా చేయూతనందించేందుకు బుధవారం చేవెళ్ల విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో బాధిత కుటుంబ సభ్యులకు రూ.లక్ష అందజేశారు. కార్యక్రమంలో ఏడీఈ స్వామినాయక్, చేవెళ్ల, మొయినాబాద్ ఏఈలు జాని మోహినుద్దీన్, హము, 1104 యూనియన్ అడిషనల్ సెక్రటరీ ఎం.భాస్కర్‌రెడ్డి, 1104 యూనియన్ ఇబ్రహీంపల్లి డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.

చేవెళ్లలో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న విద్యుత్ అధికారులు, యూనియన్ సభ్యులు